# తులారాశిఫలితములు

**చిత్త: 3,4 పాదములు**
**స్వాతి:1,2,3,4పా॥విశాఖ:1,2,3పా**



| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆదాయం | - | 14 | వ్యయం | - | 11 |
| రాజపూజ్యం | - | 7 | అవమానం | - | 7 |

వీరికి సెప్టెంబరు 12 వరకు గురుడు 12ట రజితమూర్తి. తదుపరి 1ట లోహ మూర్తి. శని వత్సరమంతయు 3ట తామ్రమూర్తి, ఆగష్టు 17 వరకు రాహువు 11ట, కేతువు 5ట లోహమూర్తులు తదుపరి రాహువు 10ట, కేతువు 4ట రజితమూర్తులు.

ఈ రాశివారికి గురుడు సంవత్సరాది నుండి సెప్టెంబరు 12 వరకు వ్యయ స్థానమందు, తదుపరి వత్సరమంతయు జన్మరాశి యందు సంచరించును. శని వత్సరాది నుండి జూన్ 19 వరకు తృతీయము నందు జూన్ 20 నుండి అక్టోబరు 25 వరకు వక్రముచే ధనస్థానమున అక్టోబరు 26 నుండి సంవత్సరాంతము వరకు ధనూరాశి యందును సంచరించును. రాహువు సంవత్సరాది నుండి ఆగష్టు 17 వరకు లాభమున తదుపరి రాజ్యస్థానమున సంచరించును. కేతువు సంవత్సరాది నుండి ఆగష్టు 17 వరకు పంచమస్థానమున ఆగష్టు 17 నుండి అర్ధాష్టమ స్థానమున సంచరించును. పరిశీలించగా గురుని వ్యయరాశి సంచారము శుభమూలక ధన వ్యయం, పుణ్యక్షేత్ర దర్శనం, స్థానచలన సూచనలు తదుపరి జన్మరాశి సంచార కాలంలో శారీరక మానసిక అనారోగ్యము స్థానచలనం, శని తృతీయరాశి సంచార కాలం సంపద, ద్వితీయ రాశి సంచార కాలము కుటుంబ మూలక సమస్యలు. రాహువు లాభస్థాన సంచారంలో ధనాగమము, రాజ్యస్థాన సంచారము మానహాని, తగవులు, కేతువు పంచమస్థాన సంచారము ధనహాని, బుద్ధిమాంద్యము, అర్ధాష్టమ స్థాన సంచారము సుఖలోపము, మాతృవర్గ మూలక క్లేశములు ఈ రాశివారికి వత్సరారంభం నుండి ఆగష్టు 17 వరకు రాహువు, జూన్ 19 వరకు శనిల బలము కలదు. గురు, కేతువుల బలము సామాన్యము. ఏ రంగములో వారికైనను సామాన్య ఫలితము. విద్యార్థులు కష్టపడిననూ ఫలితము సామాన్యం.

ఉపాధ్యాయులకు అధికారుల నుండి ఒత్తిడి. సంవత్సర ప్రారంభములో స్థానచలనము వ్యవసాయదారులకు రెండు పంటలు సామాన్యము, పాడిపరిశ్రమ, పౌల్ట్రీలు, ఫైనాన్స్, వడ్డీ, వ్యాపారులకు వృత్తి పనివారలకు, న్యాయవాదులకు, వైద్యులకు నామమాత్ర ఆదాయం. ఈ రాశివారు వ్యయ, జన్మ గురుదోష నివారణకు శివాభిషేకాలు, శివస్తోత్ర పారాయణల వల్ల మేలు. కుటుంబ స్థాన శనిదోష నివారణకు మందపల్లిలో శివాభిషేకం, తిల దానమియ్యవలెను.

ఈ రాశివారి అదృష్ట సంఖ్య **‘6’.** 5, 7, 9 తేదీలు, సంఖ్యలు, బుధ, శుక్ర, శనివారములు కలసిన యోగము. రాజ్యస్థాన రాహుదోష నివారణకు, అర్ధాష్టమ కేతుదోష నివారణకు సుబ్రహ్మణ్య స్తోత్ర, దుర్గా స్తోత్ర, సప్తశతీ పారాయణలు జరుపవలెను. స్త్రీలు మంగళ, శుక్రవార నియమములు ఆచరించవలెను.

telugucalendar.org

Copyrights to Gollapudi, TTD Relangi Tangirala - Sri Hemalambi Nama Samvatsaram 2017-2018 Rasi Phalalu. Read Disclaimer.